జాబ్ మేలాను సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : ఈనెల 6న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించు జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఫోక్స్ కాన్, మదర్ సన్ సుమీ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీలతోపాటు, డేటా ప్రో కంపెనీలు ఈ జాబ్ మేళాకు విచ్చేయు చున్నాయని, ఆ కంపెనీలలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటిఐ తదితర విద్యను అభ్యసించిన 19 ఏళ్ల నుండి 32 ఏళ్లలోపు విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 5వ తేదీ లోగా కళాశాల పని దినాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళా లో ఎంపికైన అభ్యర్థులకు ఈ కంపెనీలలో శిక్షణ ఇచ్చి, శిక్షణ సమయంలో భోజన, వసతి సౌకర్యంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి నెలకు18 వేల రూపాయల వేతనం పొందేలా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఇటువంటి సదవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీసీసీ గోడౌన్, పెట్రోల్ బంక్ రికార్డులు తనిఖీ

- పూర్తిస్థాయిలో బిల్లులు లేకపోవడంతో ఆగ్రహం
- కాఫీ కొనుగులును ప్రారంభించిన జీసీసీ చైర్మన్

విశాలాంధ్ర-జీమాడుగుల : జి.మాడుగుల మండల కేంద్రంలో జీసీసీ గోడౌన్ పెట్రోల్ బంక్ లను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేసారు జీసీసీ గోడౌన్ అక్కడకడ శిథీలా వ్యవస్థలో ఉండటంతో వెంటనే మరమ్మతు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో ఎస్టిమేషన్ వేయాలని డిఎంను ఆదేశించారు. అనంతరం పెట్రోల్ బంక్ ను సందర్శించి ప్రయాణికులకు స్వయానా చైర్మన్ పెట్రోల్ వేయటంతో ప్రజలు ఆనందంతో మునిగి తేలారు. అనంతరం రికార్డ్‌లను పరిశీలించారు. పూర్తి స్థాయిలో రికార్డులు సేల్స్ రిజిస్టార్, బిల్లులు లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. హెచ్‌బి మిల్స్ టార్పొ ఆయిల్,లాల గోడ, డీజిల్ ఇంజిన్ అయిల్స్ బిల్లులు ఎదని అడగ్గా సిబ్బంది మౌనం వహించారు వెంటనే డిఎంను పిలిచి ఎన్ని సంవత్సరాలు నుండి డిఎంగా విధులు నిర్వర్తిస్తున్నారని మండలస్థాయి గోడౌన్స్ తనిఖీ చేయటం లేదని ఘాటుగా జీసీసీ డిఎంను హెచ్చరించారు. పెట్రోల్ బంక్ ద్వారా నెలకి కోటి అరవై లక్షలు నుండి కోటి ఎనభై లక్షలు రాబడి వస్తుందని చిన్న చిన్న సమస్యలు ఉంటే నా దృష్టికి

తీసుకురావాలని వెంటనే పెట్రోల్ ట్యాంక్ రిపేరు చేయాలనీ పక్కను చెరువు నుయ్యి ఉండటం వల్ల చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పటికి ఆదాయం వచ్చేలా చూడాలని జీసీసీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ఉబ్బలగరువు గ్రామనికి వెళ్లి కాఫి రైతులతో సమావేశమై కాఫీ ధరలను వివరించారు. గత ప్రభుత్వంలో జీసీసీ కాఫీ 280 రూపాయలు ఉండేదాని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో 320 రూపాయలు కొనుగోలు చేస్తున్నామని అరబిక్ 150ఉన్న దానికి 170 రూపాయలు చేశామని రోబాష్ట 80 ఉన్నదానికి 100 రూపాయలు చేశామని రైతులు దళారుల నుండి మోసపోకుండా జీసీసీ సిబ్బంది క్లస్టర్ మీటింగ్‌లు పెట్టి రైతులకు అవగాహనా కల్పించాలని ఏపెక్స్ కమిటీ ద్వారా ఇప్పటికే ధరలు పెంచమన్నారు. మండలం ఉబ్బలగరువు గ్రామంలో జీసీసీ కాఫీ కొనుగోలును రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి,టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సొమెలి చిట్టీ బాబు,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు,ఎంపీపీ కృష్ణ మూర్తి నాయుడు హుకుంపేట మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, వంతలా సర్పంచ్ కొండబాబు, గడుతురు సర్పంచ్ సింహాచలం, మాజీ వైస్ సర్పంచ్ రిమలి కొండబాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముదు కళ్యాణం,పాడేరు అసెంబ్లీ తెలుగు యువత నాయకులు వంజరి చిరంజీవి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కోడా సురేష్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగబ్బాయి రెడ్డిబాబు, పిన్నయ్య దొర,గబ్బాడా కుమారి,కిడారి భీమ్ బాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాద్, తిరుపతి రావు, మురళి తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాడేరులో బినామీ పేర్లతో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు..!

- అనుమతుల్లేకుండా బహుళ అంతస్తులు వెలుస్తున్న పట్టించుకోని అధికారులు
- భారీగా ముడుపులు పంచాయతీ, రెవిన్యూ అధికారులకు అందాయని ఆరోపణలు

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో బినామీ పేర్లతో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు జోరుగా గిరిజనేతరులు నిర్మిస్తున్నారు. గిరిజన చట్టాలను తుంగలో తొక్కి అడ్డగోలుగా క్రయవిక్రయాలు జరుపుతు అనుమతులు లేకుండానే బహుళ అంతస్తులు కడుతున్నారు.ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పై అనేక అనుమానాలు స్థావిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఏజెన్సీ ఏరియా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులు భూములు కొనుగోలు చేయకూడదు అమ్మ కూడదు కేవలం గిరిజనులకు మాత్రమే భూమి కొనే ఆ హక్కును రాజ్యాంగం కల్పించింది.నివాస అవసరాలకు ఇతరులకు కొంత మినయింపు ఉన్న దాన్ని దుర్వినియోగం చేసి గిరిజనేతరులు భూములు కొంటున్నారు.భవనం కట్టాలంటే పంచాయతీ అనుమతి తప్పక తీసుకోవాలి భూమిపై ఉన్న హక్కు పత్రాలు చూపించాలి. అలాకాకుండా స్థానిక గిరిజనులకు గిరిజనేతరులు డబ్బు ఆశ చూపి బినామీలుగా గిరిజనులను వాడుతు వారి పేర్లపై నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.గిరిజన చట్టాలకు గిరిజనేతరులకు బినామీగా వ్యవహరిస్తున్న గిరిజనులు రాజకీయ నేతలే తుంగలో తొక్కుతున్నారని ఆరోపణలు లేకపోలేదు.

గిరిజన చట్టాలు ఉన్న పాడేరు పట్టణంలో భవనాలు భూముల అమ్మకాల జోరు తగ్గడం లేదు. పాడేరు ఏజెన్సీలో జరిగే క్రయ విక్రయాలని చట్ట విరుద్ధమే. ఇది చట్ట విరుద్ధమని తెలిసినా అధికారులు వారి పని వారు చేయడానికి ముందుకు వచ్చిన రాజకీయ నాయకుల అండ దండాలు ఉపయోగించి దాన్ని నిలుపుదల చేయడం ఆనవైతిగా పాడేరులో మారిపోయింది. రాబోయే రోజుల్లో గిరిజన ప్రాంతం గిరిజనేతరుల చేతిలో కీలుబొమ్మగా మారిపోయే పరిస్థితి లేకపోలేదు.ఎన్నో సంఘాలు గిరిజన హక్కులు చట్టాలపై పోరాడుతున్నప్పటికీ ఆ సంఘంలో కూడా గిరిజనేతరులే ఉంటూ గిరిజనేతరులకే కొమ్ముకాస్తున్న పరిస్థితి నేడు లేకపోలేదు. చింతల వీధి ప్రభుత్వ భూమి అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేసి నెలలు వ్యవధి గడుస్తున్న దాన్ని కూల్చలేని పరిస్థితి నేడు అధికారులు ఉన్నారంటే అధికారులకు ఎంత ముడుపులందు ఉంటుందో అర్థం చేసుకోవాలి మరి. కలెక్టర్ బంగ్లా నుండి చింతల వీధి వరకు పాత బస్టాండ్ నుండి నక్కల పుట్టు వరకు ప్రభుత్వ భూమి ప్రైవేటు భూములు విచ్చలవిడిగా బినామీ పేర్లతో గిరిజనేతరులు కొనుగోలు చేసి వ్యాపార సముదాయాలతో పాటు బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి దీన్ని అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారు అధికారులు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవ తీసుకొని బినామీ పేర్లతో గిరిజనేతరులు నిర్మిస్తున్న భవనాలను గుర్తించి ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని పలు మేదవి వర్గాలు, ప్రజా సంఘ నాయకులు, గిరిజన ప్రజానీకం కోరుతున్నారు.

మట్టిలో మాణిక్యాలు... మన్యం విద్యార్థులు

జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం హర్షణీయం

ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారు : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : మన్యం విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని తమ కళాశాల విద్యార్థులు నిరూపించారని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ తమ కళాశాలలో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులు పంజాబ్‌లోని గురు కాశి యూనివర్సిటీలో జరగబోవు జాతీయ స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు ఎంపికయ్యారన్నారు. కేంద్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో పంజాబ్‌లోగల గురు కాశీ యూనివర్సిటీలో ఈ నెలలో నిర్వహించబడు జాతీయ స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు తమ కళాశాలలో మొదటి సంవత్సరం బిఏ ఎకనామిక్స్ చదువుతున్న పాంగి రమేష్, వంతల మహేష్, ద్వితీయ సంవత్సరం బీఎస్సీ కంప్యూటర్స్ సైన్సు చదువుతున్న సిహెచ్ మహేష్ లు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను, వారి ఎంపికకు కారణమైన ఫిజికల్ డైరెక్టర్ శివరాం, శిక్షకుడు (కోచ్) నూకరాజులను ఆమె అభినందించారు. జాతీయస్థాయిలోనూ పథకాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఇదే క్రమంలో ఈ అభినందన సభలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఎంపికైన విద్యార్థులు, ఫిజికల్ డైరెక్టర్, కోచ్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సెల్ టవర్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలి

జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అధికారులు, నెట్ వర్క్ ఆపరేటర్లు సంయుక్తంగా జాయింట్ సర్వే పూర్తి చేసి సెల్ టవర్ల నిర్మాణాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్‌గౌడ పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయం నుండి అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు, బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ టవర్ల నిర్మాణానికి ఎదరవుతున్న స్థలాల సమస్యలను అధికారులు సమన్వయంతో జాయింట్ సర్వే చేసి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. సర్వే రిపోర్టులు వెంటనే సమర్పించాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో పనిచేయాలని బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులకు సూచించారు. రహదారుల సమస్యలను డి ఎల్సిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కొయ్యూరు మండలంలో 6 సైట్ల సమస్యలు ఉన్నాయని, హుకుంపేట మండలం 1 ఉన్నాయని బి ఎన్ ఎస్ ఎల్ అధికారులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. స్థల సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్, తాహశీల్దారులను ఆదేశించారు. జియో సెల్ టవర్ల నిర్మాణానికి ఇంకా 14 టవర్లకు అనుమతులు ఇవ్వాలని జియో అధికారులు కోరారు. వీటిలో 8 అనుమతులు ఫారెస్టు శాఖ నుండి రావాల్సి ఉందన్నారు. పెండింగ్ జాయింట్ సర్వేలు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. అధికారులు సక్రమంగా సహకారం అందించకపోతే తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు.

నిమ్మలపాలెం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధి నిమ్మలపాలెం గ్రామంలో సర్పంచ్ దేశగిరి నాగులమ్మ ఎంపీపీ బోయని కుమారి ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి నిర్వహించి కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జె.కే.ట్రస్ట్ క్యాలెండర్, డైరీలను ఏఎస్పీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చింతూరు : నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్‌ఖాన్ అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనాను మర్యాదపూర్వకంగా కలిసి ట్రస్ట్ క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించి అందజేశారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో ఉన్నత ఆశయాలతో ప్రజా సంక్షేమ దిశగా అందరం కలిసి పనిచేయాలని కొత్త ఒరవడితో ముందుకు పోవాలని శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజా క్షేమమే ధ్యేయంగా మున్ముందుకు నడవాలని అధికారులను కోరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఎటపాక : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర(2025) డైరీ, క్యాలెండర్‌ని ఎటపాక మండల, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల జనరల్ సెక్రటరీ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో వున్నా ఉపాధ్యాయులు అందరికి నూతన సంవత్సర, సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్, బద్ది ప్రసాద్, ఎస్. రాజేంద్ర ప్రసాద్, బాలకోటయ్య, రమాదేవి, రత్నరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు **మారేడుమిల్లి, రంపచోడవరం,** ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం. **7989138129, 7386603589**

ఆర్టీసీలో అక్రమ సస్పెండ్, ట్రాన్స్‌ఫర్లను ఆపాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : కార్మికుల హక్కులు పకడబందీగా అమలు చేసేందుకే రాజ్యాంగంలో అనేక చట్టాలు రూపాంతరం చెందాయని సీనియర్ న్యాయవాది, లీగల్ అడ్వైజర్ టి.జోగారావు అన్నారు. గురువారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోగారావు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను తూట్లు పొడుస్తూ కార్మికులతో చలగాట్టలాడిన దేశాలు గాని ప్రాంతాలు గాని అభివృద్ధి చెందినట్టు చరిత్రలో లేదని అన్నారు. విధానపరమైన లోపాలను కప్పిపుచ్చేందుకు దిగివనున్న కార్మికులపై జులుం ప్రదర్శించడం సరైనది కాదని ఆర్టీసీ వర్కర్లు చేసే చిన్న చిన్న తప్పులకి సస్పెండ్లు ట్రాన్సఫర్లు చేయడం సరైనది కాదని ఇది చాలా అన్యాయమని మండిపడ్డారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్.డబ్ల్యు.ఎఫ్ విజయనగరం జోనల్ అధ్యక్షులు వి.రాములు మాట్లాడుతూ ఉద్యోగ సమస్యల పరిష్కారం కొరకు చేసే భవిష్యత్తు పోరాటాలకు పూర్తి మద్దతు ఉంటుందని, అలాగే యజమాని చేతులలో కార్మికులు కీలు బొమ్మలు కారని, ఎదిరించే శక్తి ఉమ్మడిగా మనందరిలో కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్ను విధిగా అమలుచేయాలని, ఎంవిఏ సెక్షన్ 124 ప్రకారం టికెట్ తీసుకోవాల్సిన బాధ్యత ప్రయాణకులపై ఉండాలని, టికెట్‌లేని ప్రయాణానికి 500 రూపాయలు జరిమానా విధించాలని, బస్సుల్లో స్లొగన్స్ వ్రాయించాలని, చట్ట వ్యతిరేకపరమైన జీఓ 70లో సమూలంగా మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ పార్వతీపురం డిపో అధ్యక్షులు మారిపి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి.రంజిత్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.సింహాచలం, ఐర్ల సంఘం నాయకులు పి.సంగం, ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.రవికుమార్, ఎఐవైఎఫ్ నాయకులు బి.టి.నాయుడు, డిపో ఆర్టీసీ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. డిపో ఉపాధ్యక్షులు ఎస్.అప్పలరాజు వందన సమర్పణతో సమావేశం ముగించారు.

కలెక్టర్ చేతులమీదుగా డైరీల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : వివిధ శాఖల ఉద్యోగ సంఘాలకు చెందిన నూతన ఆంగ్ల సంవత్సర డైరీ, క్యాలండర్లను కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ చేతులమీదుగా ఆవిష్కరించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్లో పలు శాఖల ఉద్యోగ సంఘాల అధ్యక్షులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి సమష్టి తోడ్పాటు అవసరమన్నారు. అనంతరం రెవెన్యూ అసోసియేషన్, ఏపీ ఇరిగేషన్, రహదారులు, భవనాలశాఖ, మున్సిపల్ ఎంప్లాయిస్ వర్క్ చార్జర్లు అసోసియేషన్‌ల డైరీలు, క్యాలండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎపీజేఏసి అమరావతి రెవెన్యూ జిల్లా అధ్యక్షులు శ్రీరాంమూర్తి, ఏపీజేఏసీ అమరావతి జనరల్ సెక్రటరీ డి.జి.ప్రసాద రావు, జల వనరులశాఖ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి.గౌరినాయుడు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం.ధనుంజయనాయుడు, ఉపాధ్యక్షులు డి.ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

మొండెంఖల్లు పీసా ఎన్నిక పూర్తి

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని మొండెంఖల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకరరావు అధ్యక్షన ఎన్నికల అధికారిగా కృష్ణారావు పరివేక్షణలో జరిగిన పీసా ఎన్నికల్లో ఉపాధ్యక్షుడుగా గిరిజన నాయకుడు ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు నిత్యం గిరిజనలకు అందుబాటు లో ఉండే గిరిజన హక్కుల కోసం పోరాటం చేస్తున్నటువంటి రామకృష్ణారావును పీసా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఎప్పుడో అందుబాటులో ఉంటూ, గిరిజన హక్కులు కాపాడుతూ గిరిజన అందవలసిన ప్రతిఒక్కటి కూడా అంతేవిధంగా చూస్తానని ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మీడియాకి తెలియజేశారు. కార్యదర్శి గా గౌడు సుదర్శన్‌రావును ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామంలో ఉన్న గిరిజనులందరూ పాల్గొన్నారు.

కొత్త బస్సులకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ఏపీఎస్ఆర్టీసీ డిపోకు మూడు కొత్త బస్సులు గురువారం రావడంతో ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి సన్నిధానంలో నాటి ప్రైవేటు బస్సుల నుండి నేటి ఆర్టీసీ వరకు కోటదుర్గమ్మ తల్లి వారి ఆలయం ముందు బస్సులను నిలిపివేసి ప్రత్యేక పూజలు ఆనవాయితీగా వస్తుంది, ఆ క్రమంలోనే కొత్త బస్సులకుఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం పి వెంకటేశ్వరరావు ఆర్టీసీ ఇంజనీర్ ఎల్ రాము ఎంప్లాయిస్ యూనియన్ అగ్ర నాయకులు బికే మూర్తి జి నాదం ఎస్ఎన్ రాజు ఎస్ బంగారు నాయుడు పీవీఎస్ ఆచారి రాజారావు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలను ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం సందర్శించారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులతో మాట్లాడి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీచేసి శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరంజని, మండల కన్వీనర్ పాడి సుదర్శనరావు, నాయకులు రామారావు, రవి పాఠశాల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నేడు సీతంపేటలో విద్యుత్తుకు అంతరాయం

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో 132 కేవి పాలకొండలో నేడు తేది:03.01.2025 132/ సబ్ స్టేషన్‌లో మైంటెనెస్ వర్క్ పనులు జరుగును కనుక సీతంపేట మండలంలో విద్యుత్ అంతరాయం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 3:00లో వరకు నిలుపుదల చేయబడునని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాల కృష్ణమూర్తి, డిఈ చక్రవర్తి, సబ్ ఇంజనీర్ జి.నీలిమ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

5న జాబ్ మేలా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ డిగ్రీ చదువుకొని 18 నుండి 28 సంవత్సరములు ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 5న గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సాలూరు నందు సంకల్పం మెగా జాబ్‌మేలా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కృష్ణచైతన్య తెలిపారు. ఈ జాబ్‌మేలాలో 25 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యి అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులకు తమ వివరములను నైపుణ్యం వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్‌తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరములకు 94947 77553, 73825 59022 నందు సంప్రదించాలన్నారు.

పింఛనుదారులు లైఫ్ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం సబ్ ట్రెజరీ పరిధిలోవున్న పింఛనుదారులు జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు లైఫ్ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ చేసుకో వలసినదిగా ప్రభుత్వ పింఛనుదారుల అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లాశాఖ కార్యదర్శి దొడ్లంకి గణపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని పార్వతీపురం మన్యం జిల్లా ట్రెజరీస్ డిప్యూటి డైరెక్టరు ఆరిక మన్మధరావు వారి సిబ్బందిచే రైతు బజారు దరి రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘ భవనంలో లైఫ్ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ ను గురువారం ఉదయం ప్రారంభించారని ఈ కార్యక్రమం ఫిబ్రవరి 28వ తేదీ వరకు కార్యాలయపు పని దినములలో ఉదయం గం.10-30 నుండి మధ్యాహ్నం 1-00 గం. వరకు జరుగుతుందని కావున ఈఅవకాశాన్ని పింఛను దారులందరూ వినియోగించు కోవలసినదిగా కోరారు. అలాగే ముఖ్యంగా మంచంపట్టి లేవలేని ఫింఛనుదారుల వివరాలు ఆఫీసులో తెలియజేసినచో వారి ఇంటి వద్దకు వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయబడునని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా ట్రెజరీస్ డిడి ఆరిక మన్మధరావుకు వారి సిబ్బందికి సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈఅవకాశాన్ని పింఛనుదారులందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమములో సంఘ గౌరవాధ్యక్షులు మంచిపల్లి శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు ఆబోతుల త్రినాధం, తదితరులు పాల్గొన్నారు.

ఉపయోగాన్ని బట్టి ఎరువులు వాడుకోవాలి

విశాలాంధ్ర-పాచిపెంట : ఎరువులు ఉపయోగాలను తెలుసు కుని సరియైన సమయానికి సరియైన పద్ధతిలో రసాయన ఎరువులను వినియోగించుకుని ఎరువుల వినియోగ సామర్థ్యం వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. తాడూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్య క్రమంలో మాట్లాడుతూ నత్రజని ఎరువు యూరియా రూపంలో వేస్తున్నారని పెరుగుదలకు ఉపయోగపడుతుంది కాబట్టి మూడు దశలలో సిఫారసు చేసిన మోతాదులో యూరియాను వేసుకోవాలని భాస్వరం ఎరువు వేరు వ్యవస్థ వృద్ధికి ఉపయోగపడుతుందని కాబట్టి విత్తనంతో పాటు లేదా ఆఖరి దుక్కిలో లేదా విత్తనం నాటిన వారం రోజులలోపు మాత్రమే డిఏపి లేదా 20-20-0-13 వంటి కాంప్లెక్స్ ఎరువులను వేసుకోవాలని పొటాష్ ఎరువు పంట ఆరోగ్యానికి దిగుబడికి, నాణ్యతకు సంబంధించిన ఎరువు కాబట్టి నిర్ణీత మోతాదును రెండు భాగాలుగా చేసి విత్తనంతో పాటు ఒక భాగం పూత దశలో రెండవ భాగం వేసుకోవాలని తెలిపారు విచక్షణ రహితంగా ఎరువులు వాడితే ఖర్చు పెరిగి దిగుబడి తగ్గడమే కాకుండా భౌతిక మరియు రసాయనక స్వభావం దెబ్బతింటుందని తెలిపారు ఏకపంట విధానాన్ని విడిచిపెట్టి చేసుకోవాలని సూచించారు అనంతరం మొక్కజొన్న క్షేత్రాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై కళా జాతర

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని మొండెంఖల్లు పీహెచ్సీ పరిదిలోని జీలుగు మాను గూడ, అధ్వానం గూడ, లంకా జోడు, గ్రామాలలో రాజమహేంద్రవరానికి చెందిన వియస్ఆర్ రూరల్ మీడియాచే ప్రజా ఆరోగ్యంపై కళాజాతర, కళాకారులు రఘురామ్, చిరంజీవి లచేత నిర్వహించారు. పార్వతీ పురం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వారి సౌజన్యంతో మొండెంఖల్లు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్స్ బి.ప్రజ్ఞ, కె.వి.హర్ష వారి ఆద్వర్యంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో జన్యుపరంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం అలాగే దోమల వల్ల ప్రబలుడుతున్న మలేరియా ఫైలేరియా డెంగ్యూ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత కోసం వివాహ వయస్సు మరియు ఇంటి వద్దనే కాన్పుల కోసం ప్రతి ఒక్కరు కూడా ఆహారం తినేముందు మలవిసర్జన తరువాత చేతులు శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన మొదలగు అంశాలపై కళాజాతర నిర్వహించారు. వైద్య సిబ్బంది నాగేశ్వరరావు, తిరుపతి, సుజాత, సుప్రియ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆట నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఎటపాక : గురువారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ 2025ను ఎటపాక మండల తహసిల్దార్ కారం సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారి-2 సరియం రాజు ఆవిష్కరించారు. ఈసందర్భంగా తహశిల్దార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధికి, యువతకు ఉద్యోగ అవకాశాలు సాధించే విధంగా అలాగే చెడు అలవాట్లకు లోను కాకుండా చైతన్యమంతం చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి సరియం రాజు మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి వారి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో ఆట రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ, మండల అధ్యక్షులు కాక రాజు, ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్, మండల ఉపాధ్యక్షులు కట్టం వెంకటేశ్వర్లు, పూరి కిరణ్‌కుమార్, గుంపెన్నపల్లి అచ్చమ్మ,పాయల తులసి, గొంది లక్ష్మి, బంగారు శారద, కాంతమ్మ, ఊకే వసంతలక్ష్మి, పూనెం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా 12వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-మోతుగూడెం : అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, మోతుగూడెం శ్రీ సద్గురు ప్రసన్న సాయిబాబా ఆలయంలో 12వ వార్షికోత్సవం కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. సాయినాధునికి పంచామృతాభిషేకం, సామూహిక గురు పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నుంచి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మోతుగూడెం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎం.పీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-జి.కె.వీధి : అరకు పార్లమెంట్. నియోజకవర్గం ఎంపీ గుమ్మ తనుజరాణి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే కోటగుల్లి భాగ్యలక్ష్మికు గూడెం కొత్తవీధి మండల వైసిపి నాయకులు జిల్లా కల్చరల్ వింగ్ ఉపాధ్యక్షులు వంతల చంటిబాబు, జిల్లా వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రీమల బాలకృష్ణ, జీకే వీధి మండల మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు పొత్తూరి లక్ష్మణరావు వైసిపి నాయకులు పాడేరు ఎంపీ, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

పలువురిని పరామర్శించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న పలువురిని ప్రభుత్వ విప్ & కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి గురువారం నాడు పరామర్శించారు. ముందుగా స్థానిక ఆంధ్రపత్రిక రిపోర్టర్ శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక సీనియర్ నాయకులు గంటా జగం ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకొని, వారిని కూడా పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్‌రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, నాయకులు రామారావు, మన్మధ, రవి తదితరులు ఉన్నారు.

తోటపల్లి వెంకన్నను దర్శించుకున్న వీరేష్‌దేవ్

విశాలాంధ్ర-కురుపాం: తోటపల్లి వేంకటేశ్వరుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, సతీమణి సంజనాతో కలిసి గురువారం దర్శించుకున్నారు. తోటపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించుకుని కమిటీ సభ్యులతో కలిసి ప్రస్తుతం జరుగుతున్న నూతన ఆలయం అభివృద్ధి పనులు పరిశీలించారు. అభివృద్ధి కమిటీ మెంబర్ షిప్ తీసుకుని అభివృద్ధిలో తనకు తోచిన మొత్తం అందజేసి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానన్నారు. కమిటీ సభ్యులు ధనుంజయనాయుడు, డొల్లు పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-ఎటపాక : యటపాక మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అప్పలరాజును ఎటపాక మండల జనసేనా అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో జనసేన మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మోల సతీష్ ఎడ్ల లోకేష్, గోవింద్, వెంకట్ యూత్, ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్, కార్యదర్శి కుంజా అర్జున్, ఎస్.కె. సాయి, ఎడ్ల సాయి, గుంజ. రాజు, మేడపాటి. చిన్న వెంకన్న, కొట్టె ప్రశాంత్, గ్రామ కమిటీ అధ్యక్షులు రామతేజ గద్దం నవీన్ మొదలగువారు పాల్గొన్నారు.

యుటిఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనంతగిరి : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనంతగిరి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంజ వంజల ఈశ్వరరావు, నరాజి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ 2025 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ మండల విద్యాశాఖ అధికారి కే.బాలాజీ, గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి కూడ వెంకటరమణ, అల్లూరి జిల్లా కార్యదర్శి పుడిగి దేముడు, ఉమ్మడి జిల్లా పూర్వసహాధ్యక్షులు శెట్టి రాంబాబు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంగమ్మ, దుద్దు స్వరూప రాణి, అప్పలస్వామి, విమల గుజ్జెల కొండబాబు, సుబ్బారావు, బిఎస్ఎన్ పడాల్ గార్ల చేతులమీదుగా డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈకార్యక్రమంలో అనంతగిరి మండల యూటీఫ్ సహఅధ్యక్షులు ఎస్.గంగరాజు, ట్రెజరర్ బి.విజయ్‌కుమార్, హైస్కూల్ శాఖ నాయకులు టి.బాలకృష్ణ, బిడ్డ సింహాచలం, జె.దేముడు, గార నారాయణ, కమిడి. రఘు ఎస్.అచ్చిబాబు, కె.ప్రసాద్, కె.రామారావు, ఎస్.సూరిబాబు, కమిడి పొన్నాలు, శేఖర్, లక్ష్మణ్, దండుశేన. రమేష్ నాయుడు మండలంలో గల యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పీసా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెడతాం

ఆదివాసీ జెఏసి,ఆదివాసీ పార్టీ

విశాలాంధ్ర-కొయ్యూరు : పీసా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెడతామని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మరియు భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు హెచ్చరించారు. పీసా చట్టం గురించి తెలిసిన వారు పీసా కమిటీలో ఉంటే పీసా చట్టం సక్రమంగా అమలౌతుందని ఆదివాసీ సమాజం ఆశా భావం వ్యక్తం చేస్తుంటే,ఆదివాసేతర పార్టీల కబంధ హస్తాలలో చిక్కి ,బానిసత్వం నీడలో ఉన్న కొంతమంది ఆదివాసీలు తమ పార్టీవారు పీసా కమిటీలలో నెగ్గాలని తెగ తాపత్రయం పడుతున్నట్లు తెలిసిందని,ఏ పార్టీలో ఉన్న,పార్టీలో లేకున్నా,ప్రతి ఆదివాసీ ఆదివాసీ హక్కులు, చట్టాల గురించి తెలుసు కోవాలని చెప్తున్నప్పటికి ఆదివాసేతర పార్టీల మోజులో పడి తెలుసుకోవడంలేదు, కానీ పీసా చట్టం లాంటి ఆదివాసీలకు పవిత్రమైన చట్టంకు కమిటీల ఎంపిక జరుగుతుంటే చట్టాలపై కనీస అవగాహన లేని వారిని పోటీలో పెట్టి ప్రజలకు ప్రలోభాలకు గురి చేసి కమిటీ ఎన్నికల్లో గెలవాలని కొంతమంది రాజకీయ నాయకులు అనుకొంటున్నారని,అంగ బలం,అర్ధ బలంతో గెలిస్తే గెలవచ్చు, కానీ భవిష్యత్తులో పీసాచట్టం ప్రకారం గ్రామసభ తీర్మానంతోనే ఆయా గ్రామాలలో పనులు జరగాలి తప్పా, కమిటీలు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే జైలుకు పోవలసి వస్తుందని,గతంలో ఎవరూ పట్టించుకోలేదు కనుక ఎదో జరిగిపోయింది, ప్రస్తుతం మాత్రం ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి మరియు భారత్ ఆదివాసీ పార్టీ రెండు కళ్లతో చూస్తుంటదని తేడా వస్తే చట్ట ఉల్లంఘన క్రింద క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు పాడి లోవరాజు, శ్యామల వరలక్ష్మి, మాకాడ బూరుగులయ్య, బూరుగుల వెంకట్రావు, రీమెల పాలు, లకే రామచంద్రుడు, కోర్రు బాబురావు, లోత పద్మ శ్రీను, అశోక్ లాల్, వంజరి శంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి వాడగెడ్డ గ్రామంలో బోరు నిర్మాణం

ప్రారంభించిన లంబసింగి సర్పంచ్ శాంతికుమారి

ఎంపీపీ అనూష దేవికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు

విశాలాంధ్ర-చింతపల్లి : నీటి సమస్య పరిష్కారానికి బోరు నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, మాజీ సర్పంచ్ రఘునాథ్ అన్నారు. ఎంపీపీ కోరాబు అనూష దేవి నిధులతో మంజూరు చేసిన బోర్ నిర్మాణాన్ని పంచాయతీ కేంద్రంలోని వాడగడ్డ, లంబసింగి పెద్ద వీధి గ్రామాల ప్రజల సౌకర్యార్థం గురువారం ఆ పంచాయతీలోని ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి, వైకాపా నాయకుడు సూకరాజు, గ్రామస్తులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న వాడగెడ్డ, లంబసింగి పెద్ద వీధి గ్రామస్తుల నీటి సమస్యను (దాహార్తిని) తీర్చేందుకు ఎంపీపీ అనూష దేవిని బోరు నిర్మాణానికై కోరడం జరిగిందన్నారు. స్పందించిన ఆమె తన నిధుల నుంచి బోరు మంజూరు చేయడం జరిగిందని, ఆ బోరు నిర్మాణాన్ని చేపట్టడంతో ఈ రెండు గ్రామాల ప్రజల నీటి సమస్య పరిష్కారానికి మార్గం లభించినట్లు అయిందన్నారు. ఈ బోరు నిర్మాణాన్ని ఈ రెండు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా వారు సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గిరిబాబు నాగరాజు నందన రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకే ఆదర్శం 'దోసపాటి సత్యవతి'

ఎంపీపీ 'బడుగు రమేష్ బాబు'

విశాలాంధ్ర-కొయ్యూరు : విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయురాలు దోసపాటి సత్యవతి ఉపాధ్యాయులకే ఆదర్శమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు కొనియాడారు. గురువారం కొయ్యూరు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం దోసపాటి సత్యవతి పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాల ను అవరోధించేందుకు దోసపాటి సత్యవతి కృషి చేశారన్నారు. ప్రైవేట్ పాఠశాలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ను తీర్చిదిద్దిన ఘనత సత్యవతి కే దక్కిందన్నారు ముందుగా రమణాజీ సత్యవతి దంపతులను దుస్సాలువతో సత్కరించి పూలమాలలు వేసి పలువురు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎస్ కె వి ప్రసాద్. రావణ పల్లి హెచ్ఎం మృదుభాషిని, కొయ్యూరు సిహెచ్ పాఠశాల హెచ్ఎం మూర్తి, ఉపాధ్యాయులు చిలకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఒరిగిందేమీ లేదు

పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ

విశాలాంధ్ర-బెలగాం : కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలకు పైగా అయినా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల కోసం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ విచారం వెలిబుచ్చారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ మంత్రివర్గ సమావేశం జరుగుతుంది అంటే ఏదో మేలు జరుగుతుందని ఆశతో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ఎదురుచూడడం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వారిని నిరాశపరచడం జరుగుతూనే ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో రావలసిన బకాయిలు లేవని, ఈ ప్రభుత్వంలో ఇవ్వాల్సిన డిఎలు, ఐఆర్ పిఆర్సికి సంబంధించిన కమిషన్లు వేయడం కూడా జరగలేదని, ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు ఏ ప్రభుత్వం వచ్చినా మనకు జరిగే మేలు లేదనే పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని సూర్యనారాయణ వాపోయారు. మూడు సంవత్సరాల నుండి ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సరెండర్ లీవులు, పిఎఫ్, ఎపిజెఎల్ఐలు విడుదల చేయని పక్షంలో నూతన సంవత్సరంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు పోరుబాట పట్టకతప్పదని పిఆర్టీయు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాలేటి తవిటి నాయుడు, కాగాన విజయ్, కార్యనిర్వాహక అధ్యక్షులు గంట శశికుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భోగి రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా జరిగిన ఎస్ఎఫ్ఐ మండల మహా సభలు

విశాలాంధ్ర-సీతంపేట : మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి అని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల మహా సభలు నిర్వహించడం జరిగింది, వేదికగా 11 మందితో మండల కమిటీ వేసి మండల కమిటీ తోనే అధ్యక్ష, కార్యదర్శిలుగా తేజ, మంజు. ఎన్నికయ్యారు, ముందుగా ఈ మహా సభలను ప్రారంభ సూచికగా మాట్లాడి ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ సభ్యులు సూర్య అధ్యక్షత వహిస్తూ ప్రారంభిచారు. ఈ మహాసభలకు ఉద్దేశిస్తూ జిల్లా ఉపాధ్యక్షులు టి.అఖిల్ మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా హనర్స్ డిగ్రీ మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, అదేవిధంగా సీతంపేట మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. హాస్టల్‌లు వున్నపటికి మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఉన్నత అధికారులు స్కూల్ కాలేజీలను పరిశీలించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆదోళన చేస్తామన్నారు. అలాగే ఈ మహాసభలు భవిష్యత్తు కర్తవ్యాలు వేదికగా ఉపయోగించుకోవాలి. అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని, అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు. దానివల్లన విద్యార్థులు కుటుంబాలకు దూరం అవుతున్నారని, దొంగతనాలకు అలవాటు పడి హత్యాచారాలు చేయడానికి కూడా వెనకాడడంలేదని, దీనివలన వాళ్ల జీవితాలను కోల్పోతున్నారన్నారు. ఈకార్యక్రమంలో సీతంపేట మండల కమిటీ సభ్యులు దిలీప్, అఖిల, గ్రీన్,పృథ్వీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జీసీసీ గోడౌన్, పెట్రోల్ బంక్ తనిఖీ

రికార్డులు బిల్లులు లేకపోవడంతో ఆగ్రహం

కాఫీ కొనుగులును ప్రారంభించిన జీసీసీ చైర్మన్ కిడారి

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల మండల కేంద్రంలో జీసీసీ గోడౌన్ పెట్రోల్ బంక్ లను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ తనిఖీ చేసారు జీసీసీ గోడౌన్ అక్కడకడ శిధీలా వ్యవస్థలో ఉండటంతో వెంటనే మరమ్మతు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో ఎస్టిమేషన్ వేయాలని డిఎంను ఆదేశించారు. అనంతరం పెట్రోల్ బంక్ ను సందర్శించి ప్రయాణికులకు స్వయానా చైర్మన్ పెట్రోల్ వేయటంతో ప్రజలు ఆనందంతో మునిగి తేలరు అనంతరం రికార్డ్‌లను పరిశీలించారు పూర్తి స్థాయిలో రికార్డులు సేల్స్ రిజిస్టార్,బిల్లులు లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. హెచ్‌బి మిల్స్ టార్బో ఆయిల్, లాల గోడ, డీజిల్ ఇంజిన్ అయిల్స్ బిల్లులు ఎదని అడగ్గా సిబ్బంది మౌనం వహించారు వెంటనే డిఎంను పిలిచి ఎన్ని సంవత్సరాలు నుండి డిఎంగా విధులు నిర్వర్తిస్తున్నారని మండల స్థాయి గోడౌన్స్ తనిఖీ చేయటం లేదని ఘాటుగా జీసీసీ డిఎంను హెచ్చరించారు. పెట్రోల్ బంక్ ద్వారా నెలకి కోటి అరవై లక్షలు నుండి కోటి ఏనాభా లక్షలు రాబడి వస్తుందని చిన్న చిన్న సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని వెంటనే పెట్రోల్ ట్యాంక్ రిపేరు చేయాలనీ పక్కను చెరువు నుయ్యి ఉండటం వల్ల చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పటికి ఆదాయం వచ్చేలా చూడాలని జీసీసీ సిబ్బంది ని ఆదేశించారు అనంతరం చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఉబ్బలగరువు గ్రామనికి వెళ్లి కాఫీ రైతులతో సమావేశమై కాఫీ ధరలను వివరించారు గత ప్రభుత్వంలో జీసీసీ కాఫీ 280 రూపాయలు ఉండేదాని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో 320 రూపాయలు కొనుగోలు చేస్తున్నామని అరబిక్ 150ఉన్న దానికి 170 రూపాయలు చేశామని రోబాష్ట 80ఉన్నదానికి 100 రూపాయలు చేశామని రైతులు దళారుల నుండి మోసపోకుండా జీసీసీ సిబ్బంది క్లస్టర్ మీటింగ్‌లు పెట్టి రైతులకు అవగాహనా కల్పించాలని ఏపెక్స్ కమిటీ ద్వారా ఇప్పటికే ధరలు పెంచమని అన్నారు మండలం ఉబ్బలగరువు గ్రామంలో జీసీసీ కాఫీ కొనుగోలును రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లి ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సొమెలి చిట్టీ బాబు,అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు,ఎంపీపీ కృష్ణ మూర్తి నాయుడు హుకుంపేట మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,వంతలా సర్పంచ్ కొండబాబు, గడుతురు సర్పంచ్ సింహాచలం, మాజీ వైస్ సర్పంచ్ రిమలి కొండబాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం,పాడేరు అసెంబ్లీ తెలుగు యువత నాయకులు వంజరి చిరంజీవి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కోడా సురేష్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగబ్బాయి రెడ్డిబాబు, విన్నయ్య దొర,గబ్బాదా కుమారి,కిడారి భీమ్ బాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాద్, తిరుపతి రావు, మురళి తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై నైపుణ్య శిక్షణ

కార్యక్రమాన్ని నిర్వహించిన చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్ర వ్యవసాయ శాఖ పథకం కింద సమేతి ఆంధ్ర ప్రదేశ్, విశాఖపట్నం కు చెందిన ఆత్మ వారి సహకారంతో స్థానిక (చింతపల్లి) ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద సేంద్రియ వ్యవసాయంపై ఆరు రోజుల నైపుణ్య శిక్షణా కార్యక్రమాన్ని ఆ పరిశోధనా స్థానం సహ సంచాలకులు డాక్టర్ ఏ అప్పలస్వామి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. గ్రామీణ యువతలో వ్యవసాయ, వ్యవసాయానుబంధ రంగాలలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వలన వారు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండి స్వయం ఉపాధి పొందే మార్గాలకు అవకాశం కల్పించడానికి ఈ నైపుణ్య (స్కిల్ ట్రైనింగ్ ఫర్ రూరల్ యూత్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం శరత్ చంద్ర మాట్లాడుతూ వ్యవసాయం కొరకు తీసుకున్న పంట రుణాలను కేవలం వ్యవసాయం అవసరాల నిమిత్తమే వాడుకొని అధిక దిగుబడులను సాధించి సకాలంలో రుణాలు తిరిగి చెల్లించినట్లయితే వడ్డీ మాఫీ పొందే అవకాశం ఉందని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన వ్యవసాయ విశ్వ విద్యాలయ ఆర్ఐఏసి సభ్యుడు వండలం బాలయ్య మాట్లాడుతూ రసాయన పదార్థాలు వినియోగం చేయకుండా సేంద్రీయ పద్ధతుల ద్వారా లేక ప్రకృతి సేద్య విధానాల ద్వారా నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా పండించిన పంటలకు అమెజాన్, ఫ్లిప్కార్ట్ వంటి ఆన్లైన్ మాధ్యమాల ద్వారా మార్కెటింగ్ చేసే అవకాశాన్ని పాడేరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి బి ప్రదీప్ కుమార్ వివరించారు. అల్లూరి జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 25 మంది ఔత్సాహిక యువతి, యువకులు ఆరు రోజుల నైపుణ్య శిక్షణా కార్యక్రమంలో మెలకువలు నేర్చుకుంటున్నారని పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, నైపుణ్య శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పి.బాలహుసేన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ కే బయ్యప్ప రెడ్డి, సందీప్ నాయక్, డాక్టర్ వెంకటేష్ బాబు, జోగారావు, పాలిటెక్నిక్ కాలేజీ సిబ్బంది, గ్రామీణ యువత పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

రైతులు, భూ యజమానులు, వారసులు భూములను సంరక్షించుకోవాలి

డిప్యూటీ తహసిల్దార్ రాజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి

విశాలాంధ్ర-చింతపల్లి : రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారసులు భూములను సంరక్షించుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ గిడ్డి రాజ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మొట్టడం కృష్ణమూర్తిలు అన్నారు. రెవిన్యూ సదస్సులలో భాగంగా తాజంగి పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పంచాయతీ సర్పంచ్ వంతల మహేశ్వరి తో కలసి డిప్యూటీ తహసిల్దార్ గిడ్డి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు, అదేవిధంగా బలపం పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆ పంచాయతీ సర్పంచ్ కె రమేష్ నాయుడుతో కలిసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొట్టడం కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీ లలో రైతులు భూ యజమానుల నుంచి భూములకు సంబంధించి భూ సరిహద్దులు, మ్యుటేషన్లు, డి-ఫారం పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు భూములు గలవారికి సరిహద్దుల విషయంలోనూ, వారసులకు భూ బదలాయింపు విషయంలోనూ ఎంతో ఉపయోగకరమన్నారు. తాతలు, తండ్రుల పేరున ఉన్న భూములను వారసులు న్యాయబద్ధంగా పంచుకునేందుకు రెవిన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇటువంటి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి తాజంగి పంచాయతీలో 55 దరఖాస్తులు రాగా, బలపం పంచాయితీలో 151 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమాలలో తాజంగిలో ఆ పంచాయతీ ఉపసర్పంచ్ రవి, సచివాలయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, అదేవిధంగా బలపం పంచాయితీలో వీఆర్వో మౌనవతి, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై అత్యాచార ఘటనను నిరసిస్తూ తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు అందోళన

విశాలాంధ్ర-జిమాడుగుల : మైనర్ బాలికపై అత్యాచార ఘటనకు నిరసిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాలు స్కూలు ముందు ఆందోళన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు మాట్లాడుతూ విద్యార్థులకు రక్షణగా ఉండవలసిన అధికారుల లే మైనర్ బాలికను చూడకుండా అసత్య ఆరోపణలు చేయటం చాలా దుర్మార్గమని, స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని, ఈ విషయంపై అధికారుల చుట్టూ తిరిగిన, తమకు న్యాయం చేసే పరిస్థితిలో అధికారులు లేకపోవడం తల్లితండ్రులుగా మేము ఏం తప్పు చేశామని, కుటుంబాలు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటమాపే పరిస్థితి లేదని, తల్లిదండ్రులు తేల్చి చెప్పారు. ఈ ఘటనపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం,ఉన్నత అధికారులు ఒక ప్రత్యేకమైన విచారణ కమిటీ ఏర్పాటుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, మహిళా సంఘం నాయకులు లత కుమారి, కెజియరాని, విమల, రవణమ్మ, గిరిజన సమాఖ్య జిల్లా సహకారదర్శి సభ్యుల సెగ్గే లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ సిహెచ్ మత్స్య రాజు గోవిందరావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పండుగ శంబర జాతరకు అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, రాష్ట్ర పండుగగా ప్రకటించిన శంబర జాతరకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించే శంబర పొలమాంబ జాతర ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగని, జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అడుగు పకడ్బందీగా వేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని, అవసరమగు పైప్ లైన్లు ముందుగా వేసి నిరంతర సరఫరా ఉండాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లు కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూలైన్‌లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన అన్నారు. చిల్లర దుకాణాలు ఏర్పాటుకు కొన్ని స్థలాలు గుర్తించి అచ్చట ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నడక దారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు ఉండరాదని ఆయన ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూలైన్లు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీసులు బందోబస్తు, కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు నిర్వహణ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆదేశించారు. జాతర చూసేందుకు ప్రజలు ఎక్కే ఏనుగు కొండ వద్ద ప్రాణాలను రక్షించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా. ఓ దిలీప్ కిరణ్, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి కొండల రావు, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి.ఎస్.నగేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ తిరుపతినాయుడు, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె. చలపతిరావు, జిల్లా విపత్తుల స్పందన అధికారి కె. శ్రీనుబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, ఆహార తనిఖీ అధికారి వై రామయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం వినోద్ తదితరులు హాజరయ్యారు.

అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు అందించేందుకు సమిష్టి కృషి అవసరం

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చింతపల్లి ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపీడీవోలతో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర

విశాలాంధ్ర-చింతపల్లి : కొత్త సంవత్సరంలో కొంగొత్త ప్రణాళికలతో మరిన్ని అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు అందించేందుకు మరింత చురుకైన పాత్ర పోషించేలా ప్రతి ఒక్కరం పనిచేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. నూతన సంవత్సర శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమెను చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో యుఎస్‌వి శ్రీనివాసరావులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత ఏడాదిలో ఉమ్మడి విశాఖ జిల్లాలో చోటుచేసుకున్న ఎన్నో ఇబ్బందులను సమిష్టి కృషితో అధిగమించడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో లేనప్పటికీ, అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఒత్తిడి తీసుకువచ్చి ప్రజల పక్షాన పనిచేయాలన్నారు. అదేక్రమంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు సమిష్టిగా పనిచేయాలని సూచించారు.